ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.3 ; కనిష్ఠం 10.7





బోరుమోటారును ఆన్ చేస్తున్న రైతు స్వామి



● పంటపొలం వద్ద వ్యవసాయ విద్యుత్ మోటారు

నిరంతర విద్యుత్ అంతంత మాత్రమే!

- జిల్లాలో వ్యవసాయానికి 24 గంటలు కాదు.. 18 గంటలే విద్యుత్ సరఫరా
- యాసంగి సీజన్ పంటల సాగుకు తప్పని తిప్పలు
- సరఫరాపై అధికారులే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి
- అనాధికారిక కోతలతో అన్నదాతల ఆందోళన
- పంటల సాగుకు రైతుల వెనుకంజ!!
- జిల్లావ్యాప్తంగా సుమారుగా 30 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, 2.20 లక్షల గృహ వినియోగ విద్యుత్ కనెక్షన్లు



పంటకు నీరుపెడుతూ..

ఆదిలాబాద్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. పగలు, రాత్రి కలుపుకు ని రోజుకు 18 గంటలు మాత్రమే విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. అనాధికారికంగా కోతలు విధించడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడినా.. పూర్తిస్థాయిలో 24 గంటల పాటు విద్యుత్ సరఫరా కావడం లేదని అధికారులు చెప్పకనే చెబుతున్నారు. గతంలో ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో పెద్ద రాజకీయ దుమారమే రేపింది. కరెంట్ కోతల విషయంలో అధికారులను సంప్రదిస్తే సరైన సమాధానం చెప్పడం లేదంటున్నారు. ఈ యేడు జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. దీంతో వానాకాలం పంటల సీజన్‌కు దీటుగా..యాసంగి పంటలను సాగు చేస్తున్నారు. ప్రధానంగా శనగ, జొన్న, మొక్కజొన్న, ఇతర పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం వినియోగం పెద్దగా లేకపోయినా.. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో సుమారుగా 30వేల వరకు వ్యవసాయ కనెక్షన్లు, 2లక్షల 20వేల గృహ వినియోగ కనెక్షన్లు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. వేసవి ప్రారంభానికి ముందే పరిస్థితులు ఇలా ఉంటే.. వేసవిలో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు. అధికారులు కరెంట్ సరఫరాపై కచ్చితమైన షెడ్యూల్‌ను ప్రకటించక పోవడంతో అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు. దీంతో కరెంట్ ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో? తెలియని పరిస్థితులు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా ఉచిత విద్యుత్ సరఫరాపై అధికారిక ప్రకటన చేసేందుకు అధికారులు జంకుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో వివరాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు. అసలు సంబంధిత శాఖ అధికారులకే 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై స్పష్టత లేనట్లు కనిపిస్తోంది.

వెనకాడుతున్న రైతులు

భూగర్భజలాలు పుష్కలంగా అందుబాటులో ఉన్న యాసంగి పంటల సాగుకు రైతులు వెనుకాడుతున్నారు. ఎందుకంటే వేసవి కంటే ముందే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో.. పంటల సాగుకు రైతులు ఊగిసలాడుతున్నారు. వేసవిలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని అయోమయానికి గురవుతున్నారు. నల్లరేగడి నేలల్లో పంటలు బాగానే కనిపిస్తున్నా.. ఎర్రరేగడి నేలల్లో (చలక) నీటితడులు అందక.. రోజుల వ్యవధిలోనే పంటలు వాడుముఖం పడుతున్నాయి. తుంపర్ల సేద్యం ద్వారా శనగ, వేరుశనగ పంటలను సాగు చేస్తున్నా.. నేలలో తేమ లేకపోతే సరైన దిగుబడులు రావని అన్నదాతలు పేర్కొంటున్నారు. కొంతమంది రైతులు పత్తి పంటను తొలగించి జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, ఇతర పంటలను సాగు చేస్తున్నా.. ముదురుతున్న ఎండలతో నీటితడులు అందించడం తప్పనిసరిగా మారింది. వానాకాలంలో అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులు.. యాసంగి పంటలతోనైనా గట్టెక్కుదామంటే విద్యుత్ కోతలతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. పెట్టుబడులు పెట్టి నష్టపోయే పరిస్థితులు ఉండడంతో పూర్తిస్థాయి పంటల సాగుకు ఆసక్తి చూపడం లేదు. విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయానికి అధికారులను ప్రశ్నిస్తే మరమ్మతుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో పైనుంచి సరఫరాలోనే అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు.

పగలు 11 గంటలే సరఫరా

నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా.. అసలు పగలు 10 నుంచి 11గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతున్నట్లు తెలుస్తుంది. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కోతలతో కూడిన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 11, 12 గంటల వరకు అధికారికంగా కోతలు విధిస్తున్నారు. ఈ లెక్కన రోజుకు 18 గంటల కరెంట్ మాత్రమే సరఫరా అవుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. అర్ధరాత్రి తర్వాత విద్యుత్‌ను సరఫరా చేసినా.. పెద్దగా ప్రయోజనం ఉండదంటున్నారు. కేవలం ఆటో స్టార్టర్లు ఉన్న రైతులు మాత్రమే రాత్రి వేళల్లో సరఫరా చేస్తున్న కరెంట్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారు. నిత్యం రెండు షిఫ్టుల్లో 18 గంటల వరకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నా.. వాస్తవానికి అనాధికారిక కోతలను తీసివేస్తే 15 గంటలను మించి సరఫరా కావడం లేదని తెలుస్తుంది. అయితే డిస్కంల నుంచే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలుస్తుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా పేరిట యేడాదికి సర్వీసు చార్జీగా రూ.360లను వసూలు చేస్తున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా విద్యుత్ సరఫరా కావడం లేదని సంబంధిత శాఖ అధికారులపై రైతులు మండిపడుతున్నారు.



పగలు పూర్తిస్థాయిలో సరఫరా చేయాలి

: సవాయి స్వామి, రైతు, భీంపూర్ మండలం



వ్యవసాయానికి పగటి వేళ పూర్తిస్థాయిలో విద్యుత్‌ను సరఫరా చేయాలి. ఏ సమయంలో త్రిఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారో? అధికారులు ముందుగానే చెప్పాలి. అనాధికారికంగా కోతలు విధించడం సరైంది కాదు. రాత్రి వేళల్లో కరెంట్‌ను సరఫరా చేసినా.. ప్రయోజనం ఉండదు. కోతలు లేకుండా పగలంతా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తే సరిపోతుంది. ఇప్పుడే ఇలా ఉంటే వచ్చే వేసవి లో విద్యుత్ కోతలు ఎలా ఉంటాయో? అర్థం కావడం లేదు.

విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు

: సంపత్‌కుమార్, ఎస్ఈ, ఆదిలాబాద్



ప్రస్తుతం వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. కేవలం సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 11గంటల వరకే సరఫరా నిలిచిపోతోంది. ఆ తర్వాత పూర్తిస్థాయిలో నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. ఎప్పుడైనా మరమ్మతులు వస్తేనే ఎల్‌సీ తీసుకోవడం జరుగుతుంది. లేకపోతే నిరంతరంగా త్రిఫేజ్ విద్యుత్ సరఫరా అవుతుంది. రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.

సంక్షిప్త సమాచారం



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

'సావర్గాం బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయించాలి'

నేరడిగొండ, జనవరి 27: కుంటాల రోడ్డుకు వెళ్లే మార్గంలో సావర్గాం గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సరైన నాణ్యత ప్రామాణాలు పాటించకుండా సదరు కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని లంబాడ ఐక్య వేదిక సభ్యులు ఎమ్మెల్యేకు విన్నవించారు. గత యేడాది కురిసిన వర్షాలకు బ్రిడ్జికి ముందు భాగం, వెనుక బాగాన గల సైడ్‌కు గల రోడ్డు పూర్తిగా తెగిపోయి ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రస్తుతం బ్రిడ్జికి సైడు ఇటు, అటు వంద మీటర్ల మేర స్టోన్ పిచింగ్ చేయించాలని కోరారు.

క్రీడా సామగ్రి పంపిణీ

బోథ్, జనవరి 27: సోనాల మండల కేంద్రంలో విద్యార్థులకు శనివారం పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన క్రీడా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్న సంకల్పంతో సామగ్రిని అందజేశామన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సామగ్రిని సద్వినియోగం చేసుకొని ఆటల్లో రాణించాలని కోరారు. ఆన్‌లైన్ గేమ్స్ జోలికి పోకుండా శారీరకంగా ఆరోగ్యాన్ని ఇచ్చే ఆటలు ఆడాలని సూచించారు. ఇందులో గౌరవ అధ్యక్షులు సాయికృష్ణ, కార్యదర్శి పార్థీల అమృతరావు, సలహాదారులు రమేష్, పోతన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు దినేష్‌కుమార్, లంక విజయ్, సంతోష్, పూర్ణ హరీష్, ఉదయ్ కిరణ్, కొండమడుగు హరీష్ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికలు నిర్వహించాలి'

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 27: గత ఐదు సంవత్సరాల నుంచి కార్మిక శాఖ ఎన్నికలను నిర్వహించడం లేదని ఓరియంట్ సిమెంట్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు ఆరోపించారు. ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల కార్మికులు అనేక సమస్యలు, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాల నుంచి ఎన్నికలు నిర్వహించాలని కోరిన కాలయాపన చేస్తూ ప్రతిసారి ఎలక్షన్‌ల పేరుతో మోసపూరిత వ్యవహరిస్తూ, ఎలక్షన్లను వాయిదా వేస్తూ వస్తుందన్నారు. దీంతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. శనివారం పెద్దఎత్తున కార్మికులు లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మికులందరు డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. తొందరగానే ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ఎలక్షన్ నిర్వహించాలని, ఓటర్ లిస్టుల పేరుతో ఎలక్షన్ కోడ్ అంటూ నెలలు, సంవత్సరాల తరబడి ఎలక్షన్లను వాయిదా వేస్తూ కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున దీని కారణంతో ఈ ఎలక్షన్లను వాయిదా వేస్తూ తమను నిరాశకు గురి చేస్తూ వస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే వెంటనే ఎన్నికలు నిర్వహించాలని పలువురు కార్మికులు కోరారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు వేగవంతం

● ఇంద్రవెల్లి మండలంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్‌రాజ్ ● కేస్లాపూర్ నాగోబా ఆలయం వద్ద ముమ్మరంగా పనులు



● నాగోబా ఆలయం వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

ఇంద్రవెల్లి, జనవరి 27: త్వరలో ఇంద్రవెల్లి మండలంలోని అమరవీరుల స్థూపానికి, కేస్లాపూర్ నాగోబా ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్నారని, సభ ఏర్పాటు పనులను వేగవంతం చేసి పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ రాహుల్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ గౌస్ అలాం, అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి పీవో ఖుష్బూ గుప్తలతో కలిసి ముత్నూర్, కేస్లాపూర్ నాగోబా ఆలయానికి సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నాగోబా దేవాలయంలో చేపట్టిన జాతర ఏర్పాటు పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద సభ ప్రాంగణం, హెలిప్యాడ్‌కు అవసరమైన పనులను చేపట్టాలని అన్నారు. సీఎం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. అనంతరం ఇంద్రవెల్లి కొబ్బయ్‌గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అదేవిధంగా గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి ఓ రైతు ఆధీనంలో ఉందని, స్థానికులు మండల ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సంబంధిత అధికారులు మ్యాప్ ప్రకారం సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ నర్సయ్య, ఐటీడీఏ ఈఈ భీంరావు, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసీ గిరిజన అమరవీరుల స్థూపం వద్ద పర్యటిస్తూ..



సభా ఏర్పాట్ల మ్యాప్‌ను పరిశీలిస్తూ..

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈవో

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 27: విద్యార్థులు కష్టపడి చదువుతు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో ప్రణీత సూచించారు. ఈనెల 24న జిల్లా స్థాయి 51వ రాజ్య స్తరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన మేళాలో రాష్ట్రస్థాయికి పట్టణంలోని సీబీఆర్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కె.రత్నపాల్ తయారు చేసిన మల్టిపర్పస్ డీవైస్‌ఫర్ అగ్రికల్చర్ ఎంపికైంది. కాగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈవో ప్రణీత పాల్గొని విద్యార్థిని అభినందించి ప్రశంస పత్రాన్ని అందించారు. కాగా విజయవాడలో 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి సదరణ్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైతే జాతీయ స్థాయికి ఈ ప్రదర్శన ఎంపికవుతుంది. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఆరు సబ్ థీమ్స్‌లల్లో 16 ప్రదర్శనాలను రాష్ట్ర స్థాయికి పంపించామని తెలిపారు. రాష్ట్ర స్థాయికి 33 జిల్లాల్లో ఆదిలాబాద్ విద్యార్థి తయారు చేసిన ఈ ఎగ్జిబిట్ ఎంపికైందన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఎగ్జిబిట్ ఎంపికై జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సైన్స్‌తో పాటు విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తూ ఉన్నతంగా రాణించాలన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, కరస్పాండెంట్ శోభారెడ్డి, సీబీఆర్ ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి, గైడ్ టీచర్లు సాయిరాం, రాగసుధ, విద్యార్థులు పాల్గొన్నారు.

● పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

భీంపూర్: మండల కేంద్రం, అంతర్గం ఉన్నత పాఠశాలలను డీఈవో ప్రణీత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో ఆమెతో పాటు ప్రధానోపాధ్యాయులు, శ్రీకాంత్, శిల్ప, ఉపాధ్యాయులు జయసరతి, తిరుపతి, శివరెడ్డి, తదితరులున్నారు.



ఆదిలాబాద్‌లో విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో ప్రణీత



అంతర్గాం పాఠశాలలో విద్యార్థితో మాట్లాడుతూ..



సమావేశానికి హాజరైన అధికారులు

ఐటీడీఏ సంక్షేమ కార్యక్రమాలు వందశాతం గిరిజనులకు అందాలి

● సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జి పీవో



మాట్లాడుతున్న ఇన్‌చార్జి పీవో ఖుష్బుగుప్తా

ఉట్నూర్, జనవరి 27: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వందశాతం గిరిజనులకు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఉన్న తన చాంబర్‌లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు చేపడుతున్న కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆదివాసీ, గిరిజన ప్రజలకు వందశాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళ, శిశు సంక్షేమ, స్వయం ఉపాధి పథకాల మంజూరు అంశాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు.ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) పథకం ద్వారా పీవీటీజీ కుటుంబాలకు తాగునీరు, విద్యుత్, రోడ్లు, నివాస గృహాలు, ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాలు, జీవనోపాధి కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డీడీ రమాదేవి, డీటీడీవోలు మడావి గంగారాం, జాదవ్ అంబాజి, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి కుంరబాలు, జీసీసీ డీఎం రామానందం, ఏవో సున్నం రాంబాబు, డీఈఈ శివప్రసాద్, ఏటీడీవో క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న న్యాయాధికారి హుస్సేన్

లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం

● భూతాయి(బి)లో న్యాయవిజ్ఞాన సదస్సు

బజార్‌హత్నూర్, జనవరి 27: న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న బాధితులకు సత్వర కేసుల పరిష్కారం కోసం లోక్‌అదాలత్‌లో చూపుతామని బోథ్ సివిల్ న్యాయాధికారి బి.హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని భూతాయి(బి) గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అన్నదమ్ముళ్ల మధ్య భూముల గెట్టు పంచాయతీలు, ఇతరత్రా చిన్న విషయాలలో ఉద్రేకంలో చేసిన తప్పులకు పోలీసులు కేసులు నమోదు చేయడంతో వారు న్యాయస్థానాల చుట్టూ తిరగడం వల్ల వారికి నష్టం వాటిల్లుతుందన్నారు. అటువంటి కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతీ రోజు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామాలలో గొడవలకు పాల్పడవద్దని, ఏ సమస్య ఉన్నా ముందుగా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫడ్ జ్ఞానేశ్వర్, ఉప సర్పంచ్ సంతోష్, న్యాయవాదులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,9.45
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.55,10.50 తమిళ్: 11.00,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,1.05,7.35,10.30 4.25 తమిళ్: 4.25pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,1.00,7.30, 10.40 తమిళ్: 4.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,7.30, 10.40 తమిళ్: 4.20pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.40,7.10,10.20
PVR గలేరియా - పంజాగుట్ట 10.50,1.05,7.50,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.40,8.00,11.10
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.10,4.15,10.50
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.05,1.15,7.40,10.50
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.20,4.10,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,12.40,7.50,11.00
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 10.20,4.10,10.40
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,1.50,7.30,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,7.20
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.45,7.20,10.30
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.15,1.45,7.20,10.30
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,7.30,10.40
మంజీరమాల్ - కూకట్‌పల్లి 1.10,11.05 తమిళ్: 7.45pm
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 1.10,4.00,11.00 తమిళ్: 10.50pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,4.10,10.55 తమిళ్: 10.30pm
సుధా - శాలిబండ 1.40,8.10 తమిళ్: 11.15pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.25, 7.40 తమిళ్: 10.55pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.40,7.40,10.45
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.35,7.30,10.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.25,1.30,7.20,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25,1.30,4.35,7.35,10.20
ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35,7.15
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.20,4.20,7.15,10.25
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.35,7.30,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,3.50,10.30
సినిమాస్ - బాలానగర్ 10.00,3.50,10.30
సినిమాస్ - చందానగర్ 10.00,3.50,10.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50,11.00
రాఘవేంద్ర - మల్కాజిగిరి 11.00,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.00,7.30,10.35
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,4.30,10.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,5.00,8.00,10.55
టివోలి - సికింద్రాబాద్ 10.45,4.40,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.50,7.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.15
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 2.00,8.30 తమిళ్: 12.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25,1.30,4.35,7.35,10.20

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ థియేటర్ - కాచిగూడ 2.45pm
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30,2.30
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30pm
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.30,6.00
జ్యోతి 70 - ఆర్‌సిపురం 11.00,2.00
ఆరాధన 70 - తార్నాక 2.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,6.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,6.00
గణేష్ 70 - శంషాబాద్ 11.15,6.00
శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00
యాకుత్‌మహల్ - యాకుత్‌పుర 12.15,3.15,6.30,9.45
వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల

GLOBAL CINEMAS LLP

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్



దీక్ష సభలో మాట్లాడుతున్న యేశ్వంత్‌రావు మహరాజ్

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలి : కోరెంగా

ఇంద్రవెల్లి, జనవరి 27: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని సమాక జంగుబాయి భక్తుడు కోరెంగా యేశ్వంత్‌రావు మహరాజ్ అన్నారు. శనివారం మండలంలోని తుమ్మగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన జంగో లింగో దీక్ష సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆధ్మాత్మిక ప్రవచనలు చేశారు. ప్రతిఒక్కరూ అధ్యాత్మిక మార్గంలో ఉండాలని అన్నారు. ఈ పవిత్రమైన పుష్యమాసంలో జంగుబాయి దీక్ష స్వీకరిస్తే వారు కోరిన కోర్కెలను తీర్చే ప్రత్యక్ష దైవం జంగుబాయి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్ మహరాజ్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, జంగోలింగో ప్రచార కార్యదర్శి పెందోర్ అర్జున్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావ్, జంగు బాయి, భక్తులు ఆడ హన్మంతు, పెందోర్ పుష్పరాణి, సోయం మాన్కు పటేల్, సోయం వినోద్, హన్మంతు, తదితరులున్నారు.

SANKRANTI KING విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.40,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45 | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00 | గణేష్ 70ఎంఎం - శంషాబాద్ 2.15,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.10pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 3.45pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 2.50pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 4.20pm
INOX జివికెమాల్ - బంజారాహిల్స్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.25pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.30pm
సినిమాస్ - బాలానగర్ 4.20pm
సినిమాస్ - చందానగర్ 4.30pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.20,6.20

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15 | ఇంద్రనాగేంద్ర - కాచిగూడ 2.30pm
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15 | తాళ్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.15,6.00,9.15 | రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.15 | పుష్ప 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.00,7.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.05,7.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.15,1.00,7.20,10.40
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,7.30,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 7.30,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.40,11.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.20,7.45,11.05
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.40,7.30,10.50
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.20,7.50
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.30am,11.05pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 7.30,10.50
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.20,7.20,10.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 12.55,10.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.55,7.30,10.50
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.15,7.30,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.45,6.40,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30, 10.45pm
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 10.10,4.35
మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,4.20,10.30
సుధా - శాలిబండ 4.30pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.10,4.35,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25,4.15,7.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,4.35,7.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,4.40,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.15,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20,4.25,7.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 7.30pm, 10.40pm
సినిమాస్ - బాలానగర్ 1.10,7.15
సినిమాస్ - చందానగర్ 7.30pm,10.45pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.20,4.25
మూవీటైమ్ - అమీర్‌పేట 1.25,7.30
టివోలి - సికింద్రాబాద్ 1.00,7.20
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.15pm
షా షహెన్‌షా - చింతల్ 2.45pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.20,2.40,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 2.00,9.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,7.35,10.40

SUSPENSE THRILLER నేడే చూడండి



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.55AM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40AM
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25PM
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 11.45AM
శ్రీనివాస 70 - నరసాపూర్ 11.00,2.00,6.00,9.00

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

COMMERCIAL MASS ENTERTAINER నేడే చూడండి



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.00am | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20am | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10am
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 1.10pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm

PVR ఎస్2 70ఎంఎం ఎ/సి - వరంగల్ | PVR వేణుమాల్ ఎ/సి - నిజామాబాద్ | తిరందాజ్ 70ఎంఎం - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - కరీంనగర్ | PVR సినిమాస్ 70ఎంఎం - ఆర్మూర్ | రామకృష్ణ 70ఎంఎం - నాగర్‌కర్నూల్
గీతా 70ఎంఎం - నిజామాబాద్ | తిరుమల ఎ/సి - మహబూబ్‌నగర్ | భవాని 70ఎంఎం - కొత్తకోట

GANESH BHARI 9296509333



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ | సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

తగ్గించిన టికెట్టు ధరలకే : అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ | విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ | సూపర్ 70 - బాలాపూర్
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | స్వప్న 70 ఎంఎం - కాటేదాన్ | వర్తకి 70 ఎ/సి - అల్వాల్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | SVC సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ | శ్రీకృష్ణ 70 - హాలియాబాద్
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | తాళ్కూరి 70 - ఇసిఐఎల్ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సాయిరాం 70 - పోచంపల్లి
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ | BR హైటెక్ - మాదాపూర్ | శ్రీరాములు 70 - మూసాపేట్ | మహేశ్వరి 70 - మహేశ్వరం
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ | సాయిరంగ 70 - మియాపూర్ | వెంకటసాయి 70 - కీసర
పుష్ప 70ఎంఎం - వనస్థలిపురం | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | యాదగిరి 70 ఎసి - సంతోష్‌నగర్ | వైజయంతి 70 - నాచారం | శెట్టి సినిమాస్ 70 - నారపల్లి | ముకుంద్ 70 - మేడ్చల్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | PVR ఎస్2 నోము - మల్లాపూర్ | ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | టివోలి - సికింద్రాబాద్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్


శుభ్రం చేస్తున్న ఎంపీ సోయం బాపురావు, నాయకులు

రామాలయాన్ని శుద్ధి చేసిన ఎంపీ

బోథ్, జనవరి 27: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు జిల్లా ఎంపీ సోయం బాబురావు శనివారం సోనాల మండల కేంద్రంలోని రామాలయాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ దీక్షతీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో బీజేపీ మండల అధ్యక్షుడు శుభసూర్య, నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి రాళ్ల బండి మహేందర్, తదితరులున్నారు.

యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీవాల్

నేరడిగొండ, జనవరి 27: మండలంలోని వాగ్ధారి గ్రామంలో యువమిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంకి ముఖ్య అతిథిగా ఎంపీ సోయం బాపురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాగ్ధారి గ్రామంలో ఉన్న కొమురంభీం విగ్రహానికి ఎంపీ పూజ చేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న క్రీడాకారులను కేంద్ర స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి ప్రోత్సహిస్తామని అన్నారు. ఇందులో దక్షిణ రైల్వేబోర్డు సభ్యులు జీవి రమణ, రాళ్లబండి మహేంద్ర, బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి, యువమిత్ర యూత్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ సోయం, సర్పంచ్ గంగుబాయి, తదితరులున్నారు.

కొత్తపల్లికి బీటీ రోడ్డు మంజూరు

బజార్‌హత్నూర్, జనవరి 27: మండలకేంద్రం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కొత్తపల్లి గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో 30ఏళ్లకు పైగా ఆ గ్రామస్థులు బురదలో, ఇరుకుగా ఉండే రోడ్డుపై కాలినడకనే మండలకేంద్రానికి రావల్సి వచ్చేది. ఎన్నో ఏళ్ల నుంచి రోడ్డుకోసం ఎదురు చూడగా రూ.కోటి నిధులతో బీటీ రోడ్డును ప్రభుత్వం మంజూరు చేయడంతో గ్రామస్థుల హర్షం వ్యక్తం చేశారు. కాగా పనులను ప్రారంభించిన గుత్తేదారుకు రోడ్డు వెడల్పుపై రైతులు అభ్యంతరం తెలుపడంతో గత్యంతరం లేక పనులను ఆపివేశారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు కోసం నిరీక్షిస్తున్న గ్రామస్థులకు మళ్లీ ఆటంకం కలగడంతో వారు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ శంకర్ శనివారం సంఘటన స్థలంలో రైతులందరినీ మెప్పించి వారందరిని ఏకతాటిపై తీసుకువచ్చారు. రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంబించడంతో గ్రామస్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళీధర్, సీనియర్ అసిస్టెంట్ సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పర్చ లావణ్య సాయన్న, ఉప సర్పంచ్ చట్లవిలాస్, పీఏసీఎస్ సభ్యుడు చట్ల వినీల్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో పదవుల కోసం పాకులాట

● బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

బోథ్, జనవరి 27: గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతుకలుగా పేరు ఉన్న వారు.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో పదవుల కోసం పాకులాడుతున్నారని ఎమ్మెల్సీ దేశ్‌పతి శ్రీనివాస్ విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమాయత్త సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాన్ని విమర్శించిన వారు.. ప్రశ్నించే గొంతుకలుగా ఉన్న వారు.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం పాకులాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీని వదులుకోకుండా బలమైన ప్రతిపక్షంగా నిలబెట్టడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి బీఆర్ఎస్ పార్టీని కాల్చివేయాలని, తుడిచి వేయాలని ఇద్దరు ఒకటేగా ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను భుజాలపై వేసుకుని అధికార పార్టీని నిలదీస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. తెలంగాణ నినాదాన్ని మాట్లాడటానికి ఇష్టపడని వారు.. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ నినాదాన్ని ఎత్తుకోవాల్సి వచ్చింది అన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ జరిగిన తప్పిదాలను సరిదిద్దుకుని ప్రజాక్షేత్రంలో వెళ్లాల్సిన అవసరం పార్టీపైన ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని, వాళ్లు పార్టీకి చెట్టుకు ఉన్న వేర్ల వంటి వారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మాట్లాడుతూ హిందుత్వ నినాదంతో రానున్న ఎన్నికల్లో ప్రజల్లోకి వచ్చే వారికి ప్రజలు గుణపాఠం చెప్పే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలు బలమైన ప్రతిపక్షంగా నిలిపినందుకు ప్రజల తరఫున ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టాల్సి ఉందన్నారు. ఆ తర్వాత మాజీ ఎంపీ జి.నగేష్ మాట్లాడుతూ మితిమీరిన విశ్వాసం వద్దని, ప్రజా సమస్యలను మర్చిపోకుండా కార్యకర్తలను కాపాడుకుంటూ వారికి అండగా నిలవాల్సిన సమయం ఉందన్నారు. ఆ తర్వాతఖానాపూర్ నుంచి అసెంబ్లీ బరిలో నిలిచిన జాన్సన్ నాయక్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు మాట్లాడుతూ బోథ్ గడ్డ ఉద్యమాలకు పెట్టింది పేరు అని, ఇక్కడ నుంచి కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అయితే చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకుని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఎంపీగా గెలుపొందిన వారు ప్రజలకు ఏ మేరకు సేవ చేస్తున్నారనేది ప్రజలకు వివరించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు.

● మెజారిటీ ఇస్తానని మాట ఇచ్చా : ఎమ్మెల్యే అనిల్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తాను తనకు వచ్చిన ఓట్ల కంటే ఎక్కువగా ఎంపీ అభ్యర్థి ఓట్లను తీసుకువస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఆ మాట నిలబెట్టేందుకు కార్యకర్తలు గట్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అని పేర్కొన్నారు. బోథ్ నియోజకవర్గం మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తోందని, అలాగే కార్యకర్తల కృషి, పట్టుదలతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని పేర్కొన్నారు. అయితే కార్యకర్తలు కేటీఆర్‌కు ఇచ్చిన మాటలు రానున్న ఎన్నికల్లో నిలుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి, సర్పంచ్ సురేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

● భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త సూసైడ్ ● ఆదిలాబాద్ జిల్లాలో విషాదం


విజయ్, పల్లవి(ఫైల్)

గుడిహత్నూర్, జనవరి 27: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకోగా.. భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త సూసైడ్ చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. విషాదం నింపిన ఘటన వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రలోని కిన్వట్ తాలుకా గుల్లా గ్రామానికి చెందిన రాజమనే విష్ణు, ప్రభావతి దంపతుల కూతురు పల్లవి(20)కి ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన సేవాలే విజయ్(28)తో గత ఏడాది మే నెలలో వివాహం జరిగింది. కొన్ని నెలల పాటు వీరి సంసారం సజావుగానే సాగింది. అయితే పల్లవి కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. పుట్టింటికి వెళ్లి అక్కడ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆ తర్వాత భర్త ఇంటికి వచ్చేది. గత సంక్రాంతి పండుగకు కూడా పుట్టింటికి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది. శుక్రవారం మధ్యాహ్నం తన సోదరుడు కృష్ణ ఆమెను తీసుకొచ్చి కొల్హారిలో వదిలి వెళ్లిపోయాడు. ఈ సందర్భంగా అత్తా గారింట్లో దంపతుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. శనివారం భర్తతో పాటు కుటుంబ సభ్యులందరూ వ్యవసాయ పనులకు వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు గడియపెట్టి ఉండటంతో ఇరుగుపొరుగు వారిని పిలిచి తలుపులు తీయించి చూడగా.. పల్లవి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉంది. ఆమె భర్త విజయ్ ఆమెను చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తీసుకెళ్లగా.. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. భార్య మృతి చెందడంతో తీవ్ర మనస్థాపం చెందిన భర్త విజయ్ ఆదిలాబాద్ పట్టణ శివారు ప్రాంతమైన తిర్పెల్లి శ్మశాన వాటికకు వెళ్లి అక్కడ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఇరువురి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'పేదలను ఆదుకోవడమే లక్ష్యం'

ఉట్నూర్, జనవరి 27: పేదలను అన్నివిధాలుగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నా రు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్ వోసీ ఉత్తర్వులను ఎమ్మెల్యే మండలంలోని టక్కుగూడ గ్రామానికి చెందిన లక్ష్మి కుటుంబీలకు రూ.లక్ష, బూచిలింగం కుటుంబీకులకు రూ.2.50లక్షల ఎల్‌ఓసీని వారికి అందజేశారు.

ఆదివాసీ దేవతలకు పూజలు

ఉట్నూర్, జనవరి 27: ఆదివాసీల దేవతలు జంగుబాయి, కామ్‌దేవ్‌లను ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు శనివారం దర్శించుకున్నారు. పుష్యమి మాసానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఆదివాసీల సంస్కృతిని కాపాడుకుంటున్న ఆదివాసీల పుష్యమాసంకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. కెరమెరి మండలం కోట పరందోళి దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న జంగుబాయి గుహలను సందర్శించి జంగుబాయి దీపాన్ని మొక్కుకున్నారు.

విద్యార్థులకు అవగాహన

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 27: షీ టీం ఆధ్వర్యంలో స్థానిక జడ్పీఎస్ఎస్ హిందీ స్కూల్ తిర్పెల్లిలో షీటీం సైబర్ కాంగ్రెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా స్కూల్, కళాశాల విద్యార్థులకు ఎవరైనా పోకిరిలు ఈవీటీజింగ్, ర్యాగింగ్ చేసి ఏడిపించిన, వెంటపడి వేధించిన, ప్రేమ పెళ్లి అంటూన్న వేధించిన వెంటనే షీటీంను సంప్రదించాలన్నారు. అదే విధంగా ఫోన్లో చాటింగ్, వాట్సాప్, పేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్ ద్వారా పరిచయాలు పెంచుకోవద్దని, వాటి ద్వారా మోసపోయే అవకా శాలు ఉన్నాయని, ఇటువంటి నేరాలు జరిగిన వెంటనే షీ టీం నెం. 8712659953కి కాల్ చేయాలని సూచించారు.

గిరిజనుడి అనుమానాస్పద మృతి

ఉట్నూర్, జనవరి 27: మండలంలోని బీర్సాయిపేట కొత్తగూడలో పాత ఉట్నూర్‌కు చెందిన గిరిజనుడు గేడం నరేష్(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాత ఉట్నూర్‌కు చెందిన నరేష్ ప్రైవేట్ డ్రైవర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. నరేష్‌కు పెళ్లి అయి భార్య శశిరేఖ ఉండగా.. ముగ్గురు పిల్లలున్నారు. బీర్సాయిపేట కొత్తగూడలో భర్త మృతి చెందిన ఒకమహిళతో నరేష్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి అక్కడికి వెళ్లిన నరేష్ శనివారం ఉదయం బాత్‌రూమ్‌లో పడి మృతి చెందినట్లు గుర్తించిన వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. భార్యతో పాటు బంధువులు అక్కడికి చేరుకుని శవాన్ని పరిశీలించగా మృతదేహంపై గాయాలు ఉన్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై మనోహర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం కోసం ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై మనోహర్ వివరించారు.

ఇంటర్ అధ్యాపకులకు మళ్లీ ఎన్నికల విధులు

● అసెంబ్లీ ఎన్నికల్లో 50 రోజుల పాటు విధుల కేటాయింపు ● తిరిగి పార్లమెంట్ ఎన్నికల బాధ్యతలు ● మరో 6 రోజుల్లో ప్రాక్టికల్, 32 రోజుల్లో ఇంటర్ పరీక్షలు ● నష్టపోనున్న విద్యార్థులు ● విధులను తప్పించాలని విద్యార్థి సంఘాల డిమాండ్



భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల

భైంసా, జనవరి 27 : ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇంటర్ విద్యార్థులకు తీరని నష్టాన్ని చేకూరుస్తున్నాయి. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటర్ అధ్యాపకులకు 50 రోజుల పాటు ఎన్నికల విధులు అప్పచెప్పిన ఎన్నికల కమీషన్ తిరిగి త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల విధులను సైతం కట్టబెట్టింది..పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు మొదలుకొని ముగింపు రోజు వరకు విధులను నిర్వహించే బాధ్యతలు అప్పచెప్పింది. అయితే మరో 6 రోజుల్లో ప్రాక్టికల్ పరీక్షలు, 32 రోజుల్లో ఇంటర్ పరీక్షలు మొదలు కానున్నాయి. ఇలాంటి తరుణంలో విద్యార్థులకు సెలబస్ పూర్తి చేయడంతో పాటు పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలన్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉంటుంది. అయితే ఇంతటి గురుతర బాధ్యతలు చేపట్టాల్సిన అధ్యాపకులకు ఎన్నికల విధులు కేటాయించిన నేపథ్యంలో ఇంటర్ విద్యార్థులకు నష్టం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇంటర్ అధ్యాపకులకు ఎన్నికల విధుల నుంచి తప్పించాలని తల్లితండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

● అసెంబ్లీ ఎన్నికల విధులతో పూర్తి కాని సిలబస్

గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన 25 మందికి పైగా ఇంటర్ అధ్యాపకులకు ఎన్నికల కమిషన్ విధులను కేటాయించింది. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వేలియన్స్ టీం (ఎస్ఎస్‌టీ), వీడియో సర్వేలియన్స్ టీం (వీఎస్‌టీ) సభ్యులుగా బాధ్యతలను అప్పచెప్పింది. సంబంధిత అధ్యాపకులు అక్టోబర్ 10 నుంచి నవంబర్ 30 వరకు విధులు నిర్వహించారు. దీంతో యాభై రోజుల పాటు అధ్యాపకులు కళాశాలకు దూరంగా ఉండటం మూలంగా సెలబస్ పూర్తి కాలేదు. ప్రస్తుతం అధ్యాపకులు సెలబస్ పూర్తి చేసే ప్రక్రియతో పాటు విద్యార్థులకు ఇంటర్ పరీక్షల కోసం సన్నద్ధం చేస్తూ సందేహాలను నివృత్తి చేస్తూ ప్రాక్టికల్ పరీక్షలు కోసం సిద్ధం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో గత ఎన్నికల్లో విధులు నిర్వహించిన అధ్యాపకులందరికి తిరిగి బాధ్యతలు కేటాయించారు. వచ్చే నెలలో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో తిరిగి వీరందరూ మళ్లీ కళాశాల విధులకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు సంబంధిత అధ్యాపకులు అవే బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయి.

ఎన్నికల విధుల నుంచి అధ్యాపకులను తప్పించాలి

● బుదారి గంగాప్రసాద్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్, ఏబీవీపీ, ఇందూర్ విభాగ్



ఇంటర్ అధ్యాపకులను పార్లమెంట్ ఎన్నికల విధుల నుంచి తప్పించాలి. పరీక్షలు సమీపించిన నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే కేటాయించిన ఎన్నికల విధులను రద్దు చేయాలి. కీలకమైన సమయంలో అందుబాటులో ఉంటే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

బాధ్యతల నుంచి మినహాయింపునివ్వాలి

● కే. వినోద్‌కుమార్, అధ్యక్షులు, టీజీఎల్ఏ, నిర్మల్



ఇంటర్ అధ్యాపకులకు పార్లమెంట్ ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించాలి. ప్రాక్టికల్స్, వార్షిక పరీక్షలు సమీపించిన నేపథ్యంలో అధ్యాపకులు కళాశాలల్లో కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. విద్యార్థులకు అందుబాటులో ఉంటే వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సందేహలను నివృత్తి చేసేందుకు అవకాశం ఉంటుంది.


భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు



అధికారులను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రాంరావు పటేల్

తాగునీరు అందించేది ఎన్నడు ?

● సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు
● నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి
● ముథోల్ ఎమ్మెల్యే రాంరావు పటేల్

ముథోల్, జనవరి 27 : తాగునీరు అందించేది ఎన్నడని మిషన్ భగీరథ ఏఈలను సభ్యులు నిలదీశారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్ ఖాన్ అధ్యక్షతనలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మా ట్లాడారు. మా పదవీకాలం పూర్తయిన నేటికీ గ్రామాల్లో ఇంటింటా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైప్‌లైన్ల లీకేజీలతో సక్రమ నీరు అందుతుందా లేదా అని వచ్చేది వేసవి కాలమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులను వెంటనే వారం రోజు లోపల లీకేజీలను నిరోధించి సత్వరమే ప్రతి గ్రామానికి త్రాగునీరు అందేలా చూడాలని ఆదేశించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని క్షేత్ర స్థాయిలోకి వెళ్లి అధికారులు వీలైనంత మట్టుకు పరిష్కరించే దిశగా ముందుకు పోవాలన్నారు. ప్రతి అధికారి సమావేశానికి వచ్చేటప్పుడు సమగ్ర నివేదికతో రావాలని సూచించారు. ముథోల్, విట్టోలి, ముద్గల్, బోరిగాం తదితర గ్రామాల్లో నెటికీ పూర్తిస్థాయిలో త్రాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ్యులు రాజేందర్, భూమేష్, సత్త య్యగౌడ్, లక్ష్మీనారాయణ, రాంచందర్ తదితరులు సభ దృష్టికి తెచ్చారు. అలాగే గ్రామాల్లోని వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేయాలని అవసరం ఉన్నచోట విద్యుత్ స్తంభాలను మంజూరు చేయాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ముథోల్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని పాఠశాల భవనాలు కావాలని, సరిపడా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కస్తూరిబా పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతు న్నాయని వెంటనే అధికారులు ఈ దిశన ఆలోచించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆ పాఠశాలలో పనులు చేపట్టాలని సర్పంచ్ రాజేందర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే ఆయా అధికారులకు నివేదిక ప్రకారం ప్రతి గ్రామంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలు సుకున్నారు. ఈ నెల 31 తేదీకి సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. అలాగే ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా సమావేశానికి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌ను కూడా అధికారులు, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, తహసీల్దార్ ఎండీ అతికొద్దిన్, ఎంపీడీవో సురేష్ బాబు, జడ్పీటీసీ సరోజన, సీడీపీవో శ్రీమతి, సభ్యులు, తదితరులు ఉన్నారు.


అధికారులను నిలదీస్తున్న సభ్యులు

ముగిసిన మహాలక్ష్మి జాతర

● అలరించిన కుస్తీ పోటీలు

తానూర్, జనవరి 27 : మండలంలోని మొగిలి గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న మహాలక్ష్మీ అమ్మవారి జాతర వేడుకలు శనివారం ముగిసాయి. జాతర సందర్భంగా గ్రామంలోని ప్రధాన ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. శుక్రవారం సాయంత్రం బోనాల పండుగా శోభాయాత్ర అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అమ్మవారి బోనాల సమర్పన శోభాయాత్రలో మహిళలు మంగళహారతులతో, బోనాలతో భారీ సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ముథోల్ ఎమ్మెల్యే రాంరావుపాటిల్ జాతరను పురష్కరించుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. జాతర సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కుస్తీ పోటీలు గ్రామస్థులను అలరించాయి. కుస్తీ పోటీల్లో మల్లయోధులు తలబడ్డారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 7051, ద్వితీయ బహుమతిగా రూ. 5051 అందించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై లోకం సందీప్ ఆధ్వర్యంలోని పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుండలీక్, ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు జ్ఞానేశ్వర్, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్న ఎస్సై సందీప్

ఆధ్యాత్మిక చింతనలో చించాల

● గత 24 సంవత్సరాల నుండి హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తాహం ● భక్తి భావంతో వెల్లువిరుస్తున్న గ్రామం


భక్తితో భజనలు చేస్తున్న భక్తులు

ముథోల్, జనవరి 27 : గ్రామస్థులంతా కలిసికట్టుగా ఉంటూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కొంత డబ్బును జమ చేసి స్థానిక హనుమాన్ ఆలయంలో ఏడు రోజులపాటు ప్రతి సంవత్సరం అఖండ హరినామ సప్తాహం అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. గత 24 సంవత్సరాల నుండి శ్రీ నారాయణ మహారాజ్ యాతల్‌కర్ నేతృత్వంలో గ్రామస్థులు భక్తి మార్గం వైపు పయనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం చించాల గ్రామంలోని హనుమాన్ ఆలయంలో నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరుపుతారు. జనవరి 25వ తేదీ 2001 సంవత్సరంలో స్థానిక హనుమాన్ ఆలయంలో ఈ భక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సప్తాహం ప్రారంభమైన రోజు నుంచి సప్తాహం ముగిసే వరకు వీణ, తాళాలు వాయిస్తూనే ఉంటారు. గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి వంతుల వారీగా ఏడు రోజుల పాటు వీణ భారీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి రోజు ఉదయం ఆలయం వద్ద భారీ అన్నదానం నిర్వహిస్తారు. అలాగే ఏడు రోజులపాటు రోజు భజన భక్తులకు అల్పాహారం, భోజన సౌకర్యం కల్పిస్తారు. ప్రతిరోజు వేకువ జామున కాకగ హారతి రాత్రివేళలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహారాజులచే కీర్తన కార్యక్రమంతో పాటు రాత్రి నిర్మల్, నిజామాబాద్ జిల్లాల నుండి కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం భజన దిండులు పాల్గొని తెలుగు, మరాఠీ భజనలు చేస్తారు. గ్రామస్థులంతా కలిసిమెలసి ఉండి సుమారు రూ.3 లక్షల రూపాయలకు వెచ్చించి ఈ భక్తి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఏడు రోజులపాటు గ్రామమంతా భక్తులు, చుట్టాలతో పండుగ వాతావరణం సంతరించుకుంటుంది. సప్తాహంకు వచ్చిన భజన సభ్యులకు, మహారాజులకు సన్మానాలు చేస్తారు. ఈ సప్తాహం రోజుల్లో అన్నదానం నిర్వహించేందుకు పోటీ పడుతారు. ప్రతీ రోజు సుమారు రెండు క్వింటాళ్ల బియ్యంతో అన్నదానం చేపడతారు. నియమనిష్ఠలతో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేపడుతున్నారు. ఈ సప్తాహం నిర్వహించడంతోనే తమ గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండటంతో పాటు సుఖసంతోసాలతో ఉంటున్నామని గ్రామస్థులు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత : నారాయణ మహరాజ్

ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని నారాయణ మహారాజ్ అన్నారు. భక్తిమార్గంలో ప్రేమ, దయగుణం పెంపొందటంతో పాటు చెడు వ్యసనాలు దూరమై ఆరోగ్యంతో పాటు మనిషి సన్మార్గం వైపు వెళ్లటం జరుగుతుందన్నారు.

గ్రామంలో పాడి పంటలు వృద్ధి చెందుతున్నాయి : దాసరి శంకర్

మా గ్రామంలో 24 సంవత్సరాల క్రితం హనుమాన్ ఆలయంలో ఈ అఖండ హరినాన సప్తాహం ప్రారంభించాం. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండి చేపడుతున్నాం. అప్పటి నుంచి మా గ్రామంలో పంటలు బాగా పండుతున్నాయి. సంతోషంగా ఉంటున్నాం.


వేకువ జామున కాకగ హారతితో భక్తులు

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.6, కనిష్ఠం 14.8

నిర్మల్
జిల్లా వార్తలు
6
ఆదివారం 28 జనవరి 2024

అధికారులు ప్రొటోకాల్ పాటించాలి : జడ్పీ చైర్‌పర్సన్

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : అధికారులు ప్రొటోకాల్ పాటించాలని జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయిసంఘ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్సీ దండే విఠల్ గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. సూచించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. జడ్పీ సీఈవో సుధీర్, అధికారులు పాల్గొన్నారు.



సోషల్ మీడియాలో ఉపాధి హామీ లెక్కలు

- ట్రాన్స్‌పరెన్సీ కోసం కేంద్రం కొత్త రూల్
- గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు
- ప్రజా ప్రతినిధులకే కాకుండా ఓడిన సమీప ప్రత్యర్థులకు పూర్తి సమాచారం
- గ్రూపు అడ్మిన్‌లుగా పంచాయతీ కార్యదర్శులు
- తగ్గుతున్న సోషల్ ఆడిట్ ప్రభావం

నిర్మల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాల నివారణతో పాటు ఈ పథకం అమలులో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు చెక్ పెట్టేందు కోసం ఇప్పటికే కేంద్రప్రభుత్వం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టంను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ నిధుల వ్యయం, పనుల వివరాలతో పాటు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలందరి వివరాలు, వారికి చెల్లిస్తున్న వేతనాల విషయంలో ఆరోపణలు ఇంకా కొనసాగుతున్నాయి. దీంతో ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా చేసేందుకు కేంద్రప్రభుత్వం మరోకొత్త నిబంధనను రూపొందించింది. ఇందులో భాగంగానే ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులకే కాకుండా ఓడిపోయి రెండో స్థానంలో నిలిచిన సమీప ప్రత్యర్థులందరికీ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీల సంఖ్యతో పాటు వారు పనిచేసిన రోజుల సంఖ్య అలాగే వారికి చెల్లించిన వేతనాల వివరాలను ఈ వాట్సాప్ గ్రూపుల ద్వారా వెల్లడించేందుకు నిర్ణయించారు. గత కొంతకాలం నుంచి రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రంలోని మెజారిటీ గ్రామాల్లో అలాగే నియోజకవర్గాల్లో అధికార పార్టీ నేతలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవకతవకలను వీరిలో కొంతమంది ప్రోత్సహిస్తున్నట్లు, అలాగే అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కేంద్రప్రభుత్వం తాజాగా మరోనిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఇందులో భాగంగానే ఇక నుంచి గ్రామ పంచాయతీల వారీగా ఉపాధి హామీ పనుల వివరాలన్నింటిని తెలియజేప్పేందు కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ గ్రూపుల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీ ఛైర్మన్, మండల పరిషత్ ఛైర్మన్, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లతో పాటు వారందరిపై పోటీ చేసి ఓడిపోయిన సమీప ప్రత్యర్థులందరినీ ఈ వాట్సాప్‌గ్రూపులో చేర్చనున్నారు. దీంతో అధికారంలో ఉన్న వారికే కాకుండా ప్రతిపక్షంలో ఉన్న నేతలకు సైతం తమ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికానున్నాయి. ఈ గ్రూపులకు అడ్మిన్‌లుగా సంబంధిత గ్రామ పంచాయతీ సెక్రెటరీలు కొనసాగనున్న కారణంగా ఈ వివరాలన్ని అధికారికం కానున్నాయంటున్నారు. దీంతో ఈ పథకం అమలు విషయంలోనే కాకుండా తన పరిధిలోని గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పూర్తి వివరాలు తెలుసుకొని ఏవైనా అవకతవకలు జరిగినట్లయితే అక్కడికక్కడే బాధ్యులను ప్రతిపక్ష పార్టీల నేతలే నిలదీసే అవకాశాలున్నాయంటున్నారు. దీని కారణంగా అధికారపార్టీ నేతల ప్రమేయానికి, వారి ఒత్తిళ్లకు చెక్ పడే అవకాశాలు లేకపోలేదంటున్నారు.


సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

వాట్సాప్ గ్రూపు అడ్మిన్‌లుగా పంచాయతీ సెక్రెటరీలు

ఉపాధి హామీ పథకం పనుల వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేయనున్న వాట్సాప్ గ్రూపులకు అక్కడి గ్రామ పంచాయతీ సెక్రెటరీలు అడ్మిన్‌లుగా వ్యవహరించనున్నారు. ఈ గ్రూపులో అన్ని రకాల ప్రజా ప్రతినిధులందరితో పాటు వారిపై పోటీ చేసి ఓడిపోయి రెండోస్థానంలో నిలిచిన వారికి కూడా ఈ వాట్సాప్‌గ్రూపులో సభ్యులుగా చేర్చనున్నారు. ఒక గ్రామపంచాయతీ పరిధిలో 20 మందికి పైగా ఉపాధి కూలీలకు ఉంటే తప్పనిసరిగా వాట్సాప్‌గ్రూపు ఏర్పాటు చేయాలి. ఈ వాట్సాప్‌గ్రూపులో ప్రజాప్రతినిధులు, ఓడిపోయిన వారికే కాకుండా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు కూడా సభ్యులుగా ఉంటారు. అయితే వివరాలను పోస్ట్ చేసే అధికారం మాత్రం కేవలం గ్రూపు అడ్మిన్ అయిన పంచాయతీ సెక్రెటరీకి మాత్రమే ఉంటుంది. కేవలం ఉపాధి హామీ పనులకు సంబంధించి అక్కడి గ్రామ వివరాలను మాత్రమే గ్రూపులో అందుబాటులో ఉంచనున్నారు. మిగతా అంశాలు, వ్యవహారాలకు ఈ గ్రూపులో ప్రమేయం లేకుండా చేయనున్నారు.

అడిగే వారికి అవకాశం

కాగా ఉపాధిహామీ పనులకు సంబంధించి ఏర్పాటు చేయనున్న వాట్సాప్ గ్రూపు కారణంగా ఆయా గ్రామాల్లో ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిపక్ష నాయకునిగా కొనసాగుతున్న వారికి ఈ వాట్సాప్ గ్రూపు ద్వారా అధికారికంగా పూర్తి సమాచారం అందనుంది. దీంతో వారు అవకతవకలపై అటు అధికార పార్టీ నేతలను ఇటు బాధ్యులైన అధికారులను నిలదీసేందుకు అవకాశం ఏర్పడనుందంటున్నారు. ఇప్పటి వరకు ఉపాధిహామీకి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవాలంటే ఆర్టీఐ ద్వారానే వీలుండేది. ఇక గ్రామాల్లో ప్రతిపక్ష నేతలుగా కొనసాగుతున్న వారికి వాట్సాప్ గ్రూపు సమాచారం అస్త్రంగా మారనుందంటున్నారు.

తగ్గుతున్న సోషల్ ఆడిట్ ప్రభావం

కాగా ఉపాధి హామీ పనుల లెక్కలను నిగ్గు తేల్చాల్సిన సోషల్ ఆడిట్ ఆశించిన మేరకు ప్రభావం చూపడం లేదంటున్నారు. ఇప్పటికే పలు చోట్ల జరిగిన సోషల్ ఆడిట్‌ల ద్వారా అక్రమాలు బయటపడ్డప్పటికి ఆ అక్రమాలపై ఎలాంటి చర్యలు జరగడం లేదంటున్నారు. సోషల్ ఆడిట్ నివేదికలపై సైతం కూడా ఉన్నతాధికారులు ఆశించిన మేరకు చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కుల ఇష్టారాజ్యం కొనసాగుతోందన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా రాజకీయ పలుకుబడి, పరపతి కారణంగా ఈ సోషల్ ఆడిట్ వ్యవహారం అపహస్యం పాలవుతోందన్న అభిప్రాయాలు సైతం సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు


మహేష్‌కుమార్‌గౌడ్‌తో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు

నిర్మల్ అర్బన్, జనవరి 27 : డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు శనివారం నూతన ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు పుష్పగుచ్ఛం అందించి మహేష్‌కుమార్‌కి శుభాకాంక్షలు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి గౌరవ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలి

భైంసా న్యాయాధికారి దేవేంద్రబాబు


సమావేశంలో మాట్లాడుతున్న భైంసా న్యాయాధికారి దేవేంద్రబాబు

భైంసా, జనవరి 27 : పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని భైంసా న్యాయాధికారి దేవేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం కోర్టులో భైంసా సబ్ డివిజన్ పోలీసు అధికారులు, న్యాయవాదులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేసుల విచారణ ప్రక్రియలో సాక్షులు సకాలంలో హజరయ్యేలా చూడాలన్నారు. పాత కేసులన్నీ త్వరితగతిన పరిష్కరించేందుకు గాను అసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత విషయంలో పోలీసు అధికారులకు, న్యాయవాదులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పోలీసు స్టేషన్ల వారీగా కోర్టులో కొనసాగుతున్న కేసులు, వాటి స్థితి వివరాలను సమీక్షించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ సాధించాలి

- పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని మోదీ నేతృత్వంలో మరోమారు కేంద్రంలో బీజేపీ సర్కార్ ఏర్పాటుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. నిర్మల్‌లో శనివారం జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ గావ్ చలో అభియాన్ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి చైతన్యపర్చాలన్నారు. ఫిబ్రవరి 5 నుండి 8 వరకు బూత్ స్థాయిలో పార్టీని పటిష్ట పరిచేందుకు మండల, బూత్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, సామ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, నల్ల రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగర్ నారాయణ్ రెడ్డి, ఖానాపూర్ కన్వీనర్ అంకం మహేందర్, పదాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ వైద్య నిపుణుల సదస్సుకు జిల్లా డాక్టర్లు

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణుల జాతీయ సదస్సుకు జిల్లాకు చెందిన డాక్టర్ అప్పాల చక్రధారి, జి. రమేష్ హాజరయ్యారు. ఈ నెల 28 వరకు సదస్సు జరుగనుంది. దేశ విదేశాలకు చెందిన 7,500ల డాక్టర్లు పాల్గొనగా చిన్న పిల్లలకు, కౌమార దశలో యువతి యువకులకు వచ్చే అనేక వ్యాధులపై సమగ్ర చర్చ నిష్ణాతుల ఉపన్యాసాలు కొనసాగుతున్నట్లు డాక్టర్లు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లి పర్యటన ఖరారు

- వచ్చే నెల 2వ తేదీన ఇంద్రవెల్లి నుంచి పార్లమెంట్ ఎన్నికల సమర శంఖారావం
- అధికారులు నియోజకవర్గంలో సమస్యలను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వండి
- మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ
- ఖానాపూర్ పర్యటనలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


ఖానాపూర్‌లో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు


పెంబిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

ఖానాపూర్, జనవరి 27 : సీఎం రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లి పర్యటన ఖరారయ్యిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు స్పష్టం చేశారు. శనివారం ఖానాపూర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెల రెండవ తేదీన ఇంద్రవెల్లికి రానున్నట్లు పేర్కొన్నారు. ఇంద్రవెల్లిలో రూ.కోటితో స్మృతివనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంద్రవెల్లి ఉద్యమంలో అర్హులైన అమరుల కుటుంబాలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖానాపూర్ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రభుత్వశాఖలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తక్షణమే అధికారులు నివేదికలు తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. ఇదివరకే ఖానాపూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, సదర్మాట్ ప్రత్యేక కెనాల్ నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, కడెం ప్రాజెక్టు మరమ్మతులు తదితర అంశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తాను తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతీగ్రామంలో అవసరం ఉన్న సీసీ రోడ్లు, మురికికాలువలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వారానికి రెండు రోజులు తాను ఖానాపూర్‌లోనే అందుబాటులో ఉంటానన్నారు. తనను నాన్‌లోకల్ అంటూ ప్రచారం చేసే వారికి ఖచ్చితంగా బుద్ధి చెప్పే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు. మండలంలో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే బొజ్జు, బీర్నంది, ఖానాపూర్, సుర్జాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఖానాపూర్, తర్లపాడ్ మధ్యలో గల రెంకోని వాగుపై వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇటీవల 97 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కావడంతో లబ్ధిదారులకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం సుర్జాపూర్ చౌరస్తా నుండి సదర్మాట్ ఆనకట్ట వరకు రూ. 2.08 కోట్ల నిధులతో చేపడుతున్న బీటీ రెన్యువల్ పనులను బొజ్జు ప్రారంభించారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజేందర్, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం, కౌన్సిలర్లు కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, జిల్లా నాయకులు అమానుల్లా ఖాన్, జంగిలి శంకర్, చిన్నం రవీందర్, తదితరులున్నారు.

పేదల సంక్షేమానికే ప్రభుత్వం కృషి చేస్తుంది

పెంబి, జనవరి 27 : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన 36 చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని శెట్‌పల్లి, కొలాంగూడలో ఒక్కొక్కటి రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రానికి ప్రారంభానికి వెళ్లగా నూతన భవనానికి శిలాఫలకం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలాంగూడలో శిలాఫలకం లేదని అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం చేయకుండా తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారులు సమయపాలన పాటించాలని, అధికారులైనా, నాయకులైన ప్రోటోకాల్ పాటించాలన్నారు. అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో పని చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వప్నిల్‌రెడ్డి, సర్పంచ్ రాధా శ్రీనివాస్, సీడీపీవో సరిత, సూపర్‌వైజర్ నిర్మల, శ్రీలత, ఎంపీడీవో సుధాకర్, ఎంపీవో రత్నాకర్ రావు, తహసీల్దార్ లక్ష్మణ్, నాయకులు తులాల శంకర్, గుడిసె రమేష్, గుగ్గిళ్ల భూమేష్, సల్ల ప్రశాంత్ రెడ్డి, వెడ్మ శేఖర్, తదితరులు ఉన్నారు.

ఆదివాసులకే ఎంపీ టికెట్ ఇవ్వాలి

- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సాకి లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి మంద మల్లేష్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్

నిర్మల్ టౌన్, జనవరి 27 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులలోని 9 తెగలలో ఎవరైనా ఒకరికి మాత్రమే ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌ను కేటాయించాలని, ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన లంబాడాలకు టికెట్ కేటాయిస్తే ఆదివాసుల ప్రతాపం చూపిస్తామని అన్ని రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సాకి లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి మంద మల్లేష్ అన్నారు. నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఇప్పటికే అన్ని శాఖలలో వలస వాద లంబాడాల పెత్తనంతో ఆదివాసులకు తీవ్ర నష్ట జరుగుతుందని, ఎస్టీ జాబితా నుంచి వలస వాదులైన లంబాడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆదివాసీలకు టికెట్లు కేటాయించకుంటే తగిన బుద్ధి చెబుతామన్నారు. అమాయక ఆదివాసులను ఆసరా చేసుకొని లంబాడాలు దోచుకుంటున్నారని, ముథోల్ ఏరియా నుండి ఎంపీ టికెట్‌కు ప్రచారం చేసుకుంటున్న వలస వాది మహారాష్ట్ర నుంచి లంబాడాలను తీసుకువచ్చి తండాలు ఏర్పాటు చేసి ఎస్టీ సర్టిఫికెట్లు ఇప్పించిన సందర్భాలు ఉన్నాయని, తండాలు తయారు చేసి ఓటు బ్యాంకు పెంచుకుంటూ, రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారికి టికెట్లు ఇవ్వొద్దని రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నామన్నారు. ఆదివాసి తెగలలో గోండు, నాయక్‌పోడు, కోలాం, కోయ, తోటి, ప్రధాన్, అంధ్, మన్నేవార్, చెంచు, వీరిలో ఎవరికి టికెట్ ఇచ్చిన ఉమ్మడిగా సపోర్ట్ చేసి గెలిపించుకుంటామని, లంబాడాలకి ఇస్తే మాత్రం తిరుగుబాటు చేయక తప్పదన్నారు.

29న మండల స్థాయిలో ఆంగ్లంలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు : డీఈవో రవీందర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : ఈ నెల 29న మండల స్థాయిలో ఆంగ్లంలో విద్యార్థులకు విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... ఎస్‌సీఈఆర్‌టీ, ఎల్టా ఆధ్వర్యంలో ఈ పోటీలుంటాయన్నారు. పోటీలకు ఒక విజార్డ్, ఒక డ్రామా జట్టు మాత్రమే పాఠశాల నుంచి పాల్గొనాలన్నారు. ఫిబ్రవరి 13న జిల్లా, 19న ఉమ్మడి జిల్లా, 26న రాష్ట్ర స్థాయిలో పోటీలుంటాయని తెలిపారు. ఎల్టా ప్రతినిధులు కడార్ల రవీందర్, భూమన్న యాదవ్, వేణుగోపాల్, రతన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రూ.1 కోటీ 28 లక్షలతో గ్రంథాలయ బడ్జెట్ ఆమోదం


మాట్లాడుతున్న స్వరాజ్యం

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : జిల్లా గ్రంథాలయ 2024-2025 వార్షిక బడ్జెట్ రూ.1 కోటీ 28 లక్షలతో శనివారం ఆమోదించారు. జిల్లా గ్రంథాలయ ఇన్‌చార్జి కార్యదర్శి స్వరాజ్యం మట్లాడుతూ... జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. కంప్యూటర్, పుస్తకాలు కొనుగోలుతో పాటు గ్రంథాలయ నిర్వహణ, సెమినార్ల ఏర్పాటు తదితర వాటికి రూ.1 కోటి 28 లక్షల 45,700 రూపాయల అంచనాలతో కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. డీఎల్పీవో రమేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

దేశీదారు పట్టివేత


పట్టుకున్న దేశీదారు చూపిస్తున్న పోలీసులు

తానూర్, జనవరి 27 : మండలంలోని మొగ్గి గ్రామంలో శనివారం దేశీదారు పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని ముక్కెడ్ గ్రామానికి చెందిన జాదవ్ ఆకాశ్ అనే వ్యక్తి అక్రమంగా తీసుకువచ్చిన దేశీదారును శనివారం జరుగుతున్న జాతరలో అమ్ముతుండగా విషయం తెలుసుకొని దాడి చేయగా 17దేశీదారు బాటిళ్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

నేడు టీఏవీఎస్ మాడల్ పరీక్ష

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి చదివే విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టేందుకు ఆదివారం మాడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా కార్యదర్శి తోడసం శంభు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ప్రముఖ విద్యావేత్తలు, మేధావులతో ప్రశ్నాపత్రం రూపొందించి పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నిర్మల్ కల్చరల్, జనవరి 27 : 24వ వార్డుకు చెందిన లబ్ధిదారులు కరుణ సుధాకర్‌ల తనయ హిందూజాకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కు రూ. 1,00,116లను కౌన్సిలర్ మేడారపు అపర్ణ పంపిణీ చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 27 : నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.జే.భీమ్‌రావు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పీజీరెడ్డి, జిల్లా అధ్యక్షుడు డా. అజయ్, కళాశాల యూనిట్ అధ్యక్షుడు డా.టి. అనిల్‌కుమార్ పాల్గొన్నారు.